# అభివృద్ధికి అండగా ప్రజలు నిలువాలి

- జడ్పీ చైర్‌పర్సన్ దీపిక


మద్దిరాల : గోరెంట్ల గ్రామంలో చేనేత కార్మికుడిని ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్మన్ దీపిక, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సతీమణి కమల

మద్దిరాల, నవంబర్ 22 : తుంగతుర్తి ప్రాంతానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేండ్లుగా చేసిన అభివృద్ధికి మద్దతుగా ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అండగా నిలువాలని జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు కోరారు. బుధవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సతీమణి కమలతో కలిసి మండలంలోని గుమ్మడవెల్లి, కుక్కడం, గోరెంట్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తుంగతుర్తి ప్రాంతం ఎట్లుండే ఇప్పుడెట్లా మారిందో ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు వాళ్లు పాలించే ఏ రాష్ట్రంలోనూ నెరవేర్చలేదని తెలిపారు. అధికారంలోకి రావడానికి తప్పుడు హామీలు గుప్పిస్తున్నట్లు దుయ్యబట్టారు. ఈ ప్రాంత ప్రజలుగా మీరు మనకు మంచి చేసింది ఎవరని గమనించి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే కిశోర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్రా వెంకన్న, జడ్పీటీసీ కన్న సురాంబావీరన్న, సర్పంచ్ అక్కిరెడ్డి జ్యోతీఉపేందర్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్, వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, తీగల వెంకన్న, కోడి శ్రీనివాస్, సర్పంచ్ దామెర్ల వెంకన్న, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


అర్వపల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్


నాగారం : ఫణిగిరిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఉప్పలయ్య


తుంగతుర్తిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## బీఆర్‌ఎస్‌లో చేరికలు

అర్వపల్లి, నవంబర్ 22 : మండలంలోని కాసర్ల పహాడ్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల సీనియర్ నాయకులు బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బొడ్డు రామలింగయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్ మొగల్ సాబ్, షేక్ హుస్సేన్, పాషా, సోమయ్యతో పాటు మరికొందరు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కసనబోయిన వెంకన్న, ఉయ్యాల రాము, వేముల గణేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జిల్లా నాయకుడు రామలింగయ్య

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ చీకట్లే

- అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో ఎన్నికల ప్రచారం


మోత్కూరు : సదర్శాపురంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, పక్కన బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

మోత్కూరు, నవంబర్ 22 : కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రంలో మళ్లీ చిమ్మ చీకట్లేనని బీఆర్‌ఎస్ తుంగతుర్తి నియోజక వర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మోత్కూరు మండలంలోని సదర్శాపురం, దాచారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులు, కోలాటం ఆట పాటలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో తుంగతుర్తిని తాను పదేండ్లలో ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. పదేండ్లలో ఏ ఒక్క రోజు తుంగతుర్తి నియోజక వర్గ ప్రజల బాగోగులు పట్టని కాంగ్రెస్ నాయకులు ఎన్నికలు రాగానే ఓట్ల కోసం వచ్చి ఎన్ని జిమ్మిక్కులను చేస్తున్నారో గమనించాలని, అటువంటి కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే రైతులకు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వరన్నారు. రైతు బంధును బంద్ చేస్తారని విమర్శించారు. బునాదిగానీ కాల్వ అసంపూర్తి పనులను పూర్తి చేసి బస్వాపురం ప్రాజెక్ట్‌కు అనుసంధానం చేసి మోత్కూరు, అడ్డగూడూరుకు కాళేశ్వరం జలాలను తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. తుంగతుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే తనను ఆశీర్వదించి మరోమారు గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, నియోజక వర్గం రాజకీయ పరిశీలకుడు నేవూరి ధర్మేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, ఎంపీపీ రచ్చ కల్పనా లక్ష్మీనర్సింహారెడ్డి, ఎఫ్‌ఎస్‌సీఎస్ చైర్మన్ అశోక్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్రనాథ్, తీపిరెడ్డి మేఘారెడ్డి, కొణతం యాకూబ్‌రెడ్డి, ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు దొండ నర్సయ్య, కడమంచి వస్తాద్, సర్పంచులు అండెం రజితారాజిరెడ్డి, వర్రె కవితాశ్రీనివాస్, రాంపాక నాగయ్య, సూరారం యాదగిరి, మర్రి అనీల్, మల్లం అనిత, కాసోజు వెంకటాచారి పాల్గొన్నారు.


మోత్కూరు : దాచారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు

## అభివృద్ధి చూసి ఓటేయండి

అడ్డగూడూరు : కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మితే మోసపోయి గోసపడుతామని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ప్రజల చిరకాల కోరికలు అడ్డగూడూరును మండలం చేయడం, రూ.18 కోట్లతో మానాయికుంట, గురజాల బ్రిడ్జిని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. తుంగతుర్తి నియోజక వర్గాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా చేసుకుని దళితులందరికీ దళిత బంధు వర్తింపజేయనున్నట్లు సీఎం కేసీఆర్ తిరుమలగిరి సమర శంఖారవం సభలో హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే మండలంలోని అజీంపేట గ్రామానికి చెందిన 10 కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో శ్రీహరి, నిమ్మల సతీశ్, పండుగ స్వామి ఉన్నారు. కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీ అయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వరు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ సర్పంచ్ బాలెంల త్రివేణి, ఉప సర్పంచ్ వడకాల రణధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధికి అండగా బీఆర్‌ఎస్‌లో చేరికలు

తిరుమలగిరి, నవంబర్ 22 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి అండగా ఉండేందుకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తెలిపారు. బుధవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి 7వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు గడ్డి దిలీప్, భాస్కర్, విజయ్, వీరన్నతో పాటు పలువురు నాయకులు తిరుమలగిరిలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సతీశ్, బత్తుల శ్రీధర్ పాల్గొన్నారు.


నూతనకల్ : గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

నూతనకల్ : తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో టీక్యాతండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడ్య నాగూనాయక్‌తో పాటు మరో 10 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, సర్పంచులు లావుడ్య నర్సింగ్‌నాయక్, గుగులోతు శంకర్‌నాయక్, నాయకుడు రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలోని గానుగుబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల ప్రభాకర్‌గౌడ్ ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కిశోర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాడు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లు రాంచంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని శ్రీనివాస్, కంచర్ల కుశలవరెడ్డి, దుర్గయ్య, శ్రీహరి, సోమయ్య, కట్ల చంద్రయ్య, యాదగిరి, ప్రవీణ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.